
# రోగుల హక్కుల పరిరక్షణ కొరకు ఐ.హెచ్.ఆర్. వినతిపత్రం.






**రన్ న్యూస్ :ఆగస్ట్. 7.వరంగల్. తూర్పు. ప్రతినిధి. నల్ల. మహేష్.** అంతర్జాతీయ మానవ హక్కుల సంఘం వరంగల్ జిల్లా బృందం ఆధ్వర్యంలో వరంగల్ ఎంజీఎం ప్రభుత్వ ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డా. కె. రామ్‌కుమార్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి రోగుల హక్కుల పరిరక్షణ, నాణ్యమైన వైద్య సేవలు, ఆసుపత్రి సౌకర్యాల మెరుగుదలపై వినతిపత్రాన్ని అందజేశారు. వారు మాట్లాడుతూ, ప్రభుత్వ ఆసుపత్రులకు, వచ్చే ప్రతి రోగికి గౌరవప్రదమైన వైద్యం, పరిశుభ్రమైన వాతావరణం, తాగునీరు, పారిశుద్ధ్యం, సరిపడా మందులు, వైద్య సిబ్బంది అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది. అలాగే రోగుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఈ వినతిపత్రాన్ని సానుకూలంగా స్వీకరించిన మెడికల్ సూపరింటెండెంట్ డా. కె. రామ్‌కుమార్ రెడ్డి, ఆసుపత్రిలో రోగులకు మెరుగైన సేవలు అందించేందుకు అవసరమైన చర్యలు కొనసాగుతాయని హామీ ఇచ్చారు. వరంగల్ జిల్లా పబ్లిక్ సేఫ్టీ ఆఫీసర్స్ , డాక్టర్ సురేష్ బాబు,శివరామకృష్ణ, మధుకర్, సునీల్ కుమార్, శ్రవణ్ కుమార్ పాల్గొనడం జరిగింది. ప్రజల హక్కుల పరిరక్షణ, ప్రభుత్వ సేవల మెరుగుదల కోసం ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ఆధ్వర్యంలో ఇటువంటి కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని సంస్థ ప్రతినిధులు తెలియజేయడం జరిగింది.ల

## పేద విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ,సన్మానించిన స్కూలు యాజమాన్యం.




**రన్ న్యూస్ :ఆగస్ట్. 7.వరంగల్. తూర్పు. ప్రతినిధి. నల్ల. మహేష్.** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మామునూరు క్యాంపులో పూర్వ విద్యార్థులు ఇచ్చిన విరాళాలను సైకిల్ రూపంలో పేద విద్యార్థులు చదువులో చురుకైన స్టూడెంట్స్ కి సైకిళ్ల పంపిణీ చేయడం జరిగింది . వారిని సన్మానించిన స్కూల్ యాజమాన్యం. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కళ్లెపు సురేందర్ అసిస్టెంట్ ఇంజనీర్ బిడిఎల్ రిటైర్డ్ , సీనియర్ నేషనల్ ప్లేయర్. మాజీ కార్పొరేటర్ జలగం రంజిత్ , తెలంగాణ ఉద్యమ నాయకుడు కొడారి రవీందర్ , సైకిళ్లు పంపిణీ చేశారు . కళ్లెపు సురేందర్ మాట్లాడుతూ విద్య వల్ల బంగారు భవిష్యత్తు ఉంటుందని ముమ్ముందు మీరందరూ ఉన్నత పదవులలో ఉండాలని విద్య వల్ల బంగారు భవిష్యత్తు ఉంటుందని మరియు ఉన్నత ఉద్యోగాలు సాధించవచ్చునని అన్నారు . మీరందరూ కష్టపడి చదువుకోవాలని సూచించారు .ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు బి నరసింహ ఉపాధ్యాయులు, కళ్యాణి ,సుజాత , మణిమాల , లతా , తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ వరంగల్ జిల్లా సహాయ కార్యదర్శి ,కాశిబుగ్గ మండల, అక్షిత. పత్రిక, పాత్రికేయులు, శ్రీనివాసాచారి . ఈ కార్యక్రమాన్ని ఇంత దిగ్విజయంగా నడిపించిన బి.సంపత్.కీలకంగా వ్యవహరించి సైకిళ్ళు పంపిణీ చేయడం జరిగింది.

## దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలి,

కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు చిలువేరు శ్రీనివాస్ డిమాండ్

దీక్ష విరమింప చేసిన దళిత క్రైస్తవ ఐక్యవేదిక నాయకులు





**రన్ న్యూస్ / వరంగల్ జిల్లా ప్రతినిధి** దళిత క్రైస్తవులకు న్యాయం చేయాలని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు చిలువేరు శ్రీనివాస్ అన్నారు. వరంగల్ పోచమ్మ మైదాన్ లో గత ఐదు రోజుల నుండి దళిత క్రైస్తవ ఐక్య వేదిక వ్యవస్థాపకుడు ఈర్ల కుమార్ ఆధ్వర్యంలో తోటి క్రైస్తవులతో కలిసి శాంతి నిరాహార దీక్ష చేపట్టారు. ఈ నేపథ్యంలో శాంతియుత దీక్ష చేస్తున్న నాయకులకు శుక్రవారం చిలువేరు శ్రీనివాస్ వారికి మద్దతు తెలిపి అనంతరం నిమ్మరసం నాయకులకు అందించి దీక్ష విరమింప చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ..ఈ దేశంలో మతం మారినంత మాత్రాన ఒక మనిషి సామాజిక పరిస్థితి మారిపోదు, దళితుడు క్రైస్తవ మతంలోకి మారినా అతను ఎదుర్కొనే వివక్ష, అవమానాలు, సామాజిక వెనుకబాటుతనం అలాగే కొనసాగుతున్నాయి. కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో అధికారంలోకి రావడంతో రాహుల్ గాంధీ నేతృత్వంలో దళితులకు క్రైస్తవ కల్పిస్తారని తెలిపారు. దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కాంగ్రెస్ పార్టీ కోరుతూ తెలంగాణ శాసనసభలో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపిన విషయాన్ని ఈ సందర్భంగా దళిత క్రైస్తవ ఐక్యవేదిక నాయకుల దృష్టికి తీసుకెళ్లనున్నారు ఎస్సీ సెల్ రాష్ట్ర ఆదేశాల మేరకు బిజెపి ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ కేంద్ర ప్రభుత్వానికి సమర్పించనున్న ప్రధాన నివేదిక అంశాలు మతం మారినంత మాత్రాన దళితుల సామాజిక వెనుకబాటుతనం దూరం కాదు దళిత క్రైస్తవులకు కూడా ఎస్సీలకు ఉన్న అన్ని రాజ్యాంగ హక్కులు కల్పించాలి 1950 రాష్ట్రపతి ఉత్తర్వును సవరించాలని కేంద్రాన్ని కోరాలి. -సామాజిక న్యాయం జరగాలంటే దళిత క్రైస్తవులను ఎస్సీ జాబితాలో చేర్చడం అవసరం తెలంగాణలోని అన్ని ప్రధాన క్రైస్తవ సంఘాల నాయకులు,ఎస్సీ సెల్ కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తుందని కాంగ్రెస్ పార్టీ ఎస్సెల్ జిల్లా అధ్యక్షులు చిలువేరు శ్రీనివాస్ హెచ్చరించారు ఈ దీక్ష కార్యక్రమంలో వర్దన్న పేట మండలం పాస్టర్ జన్ను ప్రభాకర్ డిసిఐవి వరంగల్ తూర్పు కన్వీనర్ ఎం కే బాబు వరంగల్ మండల కన్వీనర్ జన్ను యోసెప్ రాజ్, జన్ను ప్రమోద్ జన్ను కర్ణాకర్,వరంగల్ యూత్ కన్వీనర్ జన్ను ప్రశాంత్ నేతలు సిలువేరు నగేష్ ఎర్రోళ్ల బాబు నాగారపు స్వామి జన్ను దయాకర్,దౌడు విజయ్ రాజు గిన్నరపు దయాకర్ డాక్టర్ గనిపాక క్రాంతి, ఈర్ల హరినాథ్ జన్ను సుధాకర్ జూపాక సురేష్,అరిశం శంకర్ మంద సురేందర్ కొల్లూరి కిరణ్, జూపాక బన్నీ, పాల్గొన్నారు

## ప్రపంచ ఆదివాసి దినోత్సవ వేడుకలు రేపు




**పార్వతీపురం, ఆగస్టు 7:**రన్ న్యూస్, పార్వతీపురం మన్యం జిల్లా యంత్రాంగం, ఐటిడిఎ సంయుక్త ఆధ్వర్యంలో ప్రపంచ ఆదివాసి దినోత్సవ జిల్లా స్థాయి వేడుకలు--2026ను ఆగస్టు 8న ఘనంగా నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమం శనివారం ఉదయం 10:30 గంటలకు పార్వతీపురంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో జరగనుంది. జిల్లా కలెక్టర్, జిల్లా మేజిస్ట్రేట్ మరియు ఐటిడిఎ ఛైర్మన్ డా. ఎన్. ప్రభాకరరెడ్డి, ఐఏఎస్ అధ్యక్షతన వేడుకలు నిర్వహించబడనున్నాయి. కార్యక్రమంలో ఐటిడిఎ పార్వతీపురం ప్రాజెక్టు అధికారి, జాయింట్ కలెక్టర్ శ్రీమతి వైశాలి ఆర్., ఐఏఎస్, ఐటిడిఎ సీతంపేట ప్రాజెక్టు అధికారి శ్రీ పవార్ స్వప్నిల్ జగన్నాథ్, ఐఏఎస్ తదితర అధికారులు పాల్గొంటారు. ఈ సందర్భంగా ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు సకాలంలో హాజరై కార్యక్రమాన్ని విస్తృతంగా ప్రజలకు చేరవేసి విజయవంతం చేయాలని జిల్లా యంత్రాంగం కోరింది.

## రైతు బజార్‌కు ఎమ్మెల్యే కందుల శంకుస్థాపన



**మార్కాపురం జిల్లా ఆగస్టు 7, (రన్ న్యూస్ ప్రతినిధి):** రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించడంతో పాటు వినియోగదారులకు నాణ్యమైన కూరగాయలు, పండ్లు అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో మార్కాపురం పట్టణంలోని తర్లుపాడు రోడ్డులో ఏర్పాటు చేయనున్న రైతు బజార్‌కు మార్కాపురం ఎమ్మెల్యే, ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ అంచనాల కమిటీ సభ్యుడు కందుల నారాయణరెడ్డి శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. రైతులు తమ పంటలను నేరుగా వినియోగదారులకు విక్రయించుకునే అవకాశం రైతు బజార్ ద్వారా కలుగుతుందని, దీనివల్ల రైతులకు గిట్టుబాటు ధర లభించడంతో పాటు ప్రజలకు సరసమైన ధరలకు తాజా వ్యవసాయ ఉత్పత్తులు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. రైతు బజార్ నిర్మాణ పనులను నాణ్యతా ప్రమాణాలతో వేగంగా పూర్తి చేసి త్వరలోనే ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మార్కాపురం నియోజకవర్గ అభివృద్ధితో పాటు రైతులు, ప్రజల అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతుల కల్పనకు కృషి కొనసాగిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎం. విజయ సునీత, ఆర్డీవో వెంకట శివరామిరెడ్డి, జనసేన మార్కాపురం ఇన్‌చార్జి ఇమ్మడి కాశీనాథ్, జిల్లా బీజేపీ అధ్యక్షుడు పీవీ, అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఆషాఢ బోనాల వేడుకల్లో పాల్గొన్న మున్సిపల్ చైర్‌పర్సన్ పెండెం శ్రీలక్ష్మీరామానంద్.



**రన్ న్యూస్ చెన్నారావుపేట ప్రతినిధి మన్యం వీరేందర్ రెడ్డి ఆగస్టు 7.** ఆషాఢ మాసాన్ని పురస్కరించుకుని నర్సంపేట బాలాజీ మహిళా డిగ్రీ కళాశాలలో నిర్వహించిన బోనాల వేడుకలు భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నర్సంపేట మున్సిపల్ చైర్‌పర్సన్ పెండెం శ్రీలక్ష్మీరామానంద్ హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రజలందరికీ ఆయురారోగ్యాలు ఆకాంక్షించారు,కళాశాల విద్యార్థినులు సంప్రదాయ వస్త్రధారణలో బోనాలను సమర్పిస్తూ సాంస్కృతిక కార్యక్రమాలతో వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మీరామానంద్ మాట్లాడుతూ తెలుగు సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. విద్యార్థుల్లో మన సంస్కృతిపై అవగాహన పెంపొందించే ఇటువంటి కార్యక్రమాలు అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మోర్తాల రామ్ రాజ్, మాజీ ఎంపీటీసీ కాట ప్రభాకర్, నర్సంపేట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొంత రంజిత్, కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు, విద్యార్థినులు, స్థానిక ప్రజా ప్రతినిధులు మరియు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

## భారతీయ హిందూ పరిషత్ వరంగల్ జిల్లా అధ్యక్షులుగా,చెనుగరపు శ్రీధర్ నియామకం.



**రన్ న్యూస్ :ఆగస్ట్. 7వరంగల్. తూర్పు. ప్రతినిధి. నల్ల. మహేష్.** భారతీయ హిందూ పరిషత్ వరంగల్ జిల్లా అధ్యక్షులుగా,చెనుగరపు శ్రీధర్ వారిని సంస్థ రాష్ట్ర నాయకత్వం నియమించబడింది. శ్రీధర్ వారు గత కొంతకాలంగా ధర్మసేవ, గోరక్షణ, విశ్వ సనాతన కార్యక్రమాలు, గో మాత సేవతో పాటు వివిధ సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ సమాజ సేవలో విశేష కృషి చేస్తున్నారు. ఆయన సేవా తత్పరత, అంకితభావాన్ని గుర్తించిన జాతీయ కార్యదర్శి, కోల శివరామకృష్ణ, తెలంగాణ రాష్ట్ర అద్యక్షులు ,వరంగల్ ఉపాధ్యక్షులు,ఆకుల సునీల్ కుమార్, ఈ కార్యక్రమాల్లో పాల్గొని సంస్థ నాయకత్వం వరంగల్ జిల్లా అధ్యక్ష బాధ్యతలను అప్పగించడం జరిగింది. శ్రీధర్ వారు మాట్లాడుతూ, తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ, హిందూ ధర్మ పరిరక్షణ, గోరక్షణ, యువతలో జాతీయ చైతన్యం, సేవా కార్యక్రమాల విస్తరణ కోసం జిల్లా వ్యాప్తంగా మరింత సమర్థవంతంగా పనిచేస్తానని తెలిపారు. భారతీయ హిందూ పరిషత్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు, సేవా కార్యక్రమాలను గ్రామ స్థాయి వరకు విస్తరించేందుకు కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. ఈ నియామకాన్ని పలువురు సామాజిక, ధార్మిక సంస్థల ప్రతినిధులు, హిందూ సంఘాల నాయకులు,కార్యకర్తలు స్వాగతిస్తూ శ్రీధర్ వారిని అభినందనలు తెలియజేయడం జరిగింది.

## జాతీయ చేనేత దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న సీఎం



చీరాల, ఆగస్టు 7:రన్ న్యూస్, జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకుని “నేతన్న సేవలో” పథకం ప్రారంభోత్సవం సందర్భంగా చీరాలకు విచ్చేసిన గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి హెలిపాడ్ వద్ద రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మంత్రి గొట్టిపాటి రవికుమార్ గారు ముఖ్యమంత్రిని ఆత్మీయంగా ఆహ్వానించి, అనంతరం జాతీయ చేనేత దినోత్సవ వేడుకలు మరియు “నేతన్న సేవలో” పథకం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రుద్రగూడెం గ్రామ కాంగ్రెస్ నాయకుడు కర్ణాకర్ మృతదేహానికి నివాళులర్పించిన నర్సంపేట మార్కెట్ చైర్మన్ పాలయి శ్రీనివాస్.




**రన్ న్యూస్ చెన్నారావుపేట ప్రతినిధి మన్యం వీరేందర్ రెడ్డి ఆగస్టు 7.** నల్లబెల్లి మండలం రుద్రగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు గాదె కరుణాకర్ అకాల మరణం చెందగా వారి మృతదేహంపై పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చిన నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పాలయి శ్రీనివాస్. ఈ కార్యక్రమంలో నల్లబెల్లి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వైనాల అశోక్ పిఏసిఎస్ డైరెక్టర్ మామిళ్ల రాజిరెడ్డి మండల నాయకులు బత్తిని మహేష్, ద్యాగలకృష్ణ ఎన్ ఎస్ యు ఐ డివిజన్ అధ్యక్షులు భరత్ మండల సోషల్ మీడియా అధ్యక్షులు సురేష్ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు గాదె మోహన్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోటి మాజీ అధ్యక్షులు అజ్మీర తిరుపతి నాయకులు రాజు,బాలరాజు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఫోటోలో ఉన్న వ్యక్తి కుటుంబ సభ్యులకు తెలపండి.

వర్షంలో తడిసి ముద్దవుతున్న

మతిస్థిమితం లేని వ్యక్తి.



**రన్ న్యూస్ చెన్నారావుపేట ప్రతినిధి మన్యం వీరేందర్ రెడ్డి ఆగస్టు 6.**తొర్రూర్ నుంచి కంటాయపాలెం వెళ్ళు మార్గం మధ్యలో వంపుల తండా దగ్గర నిన్న రాత్రి నుండి ఇప్పటివరకు వర్షంలోనే గుర్తు తెలియని వ్యక్తి ఉన్నారు పేరు ఊరు అడిగితే చెప్పట్లేదు మతిస్థిమితం లేదు ఆయన వివరాలు తెలిస్తే వారి కుటుంబ సభ్యులకు దయచేసి తెలియపరచగలరు. ఇంక వర్షంలోనే వణుకుతూ అక్కడే కూర్చున్నాడు వివరాలు చెప్పట్లేదు అలానే ఉంటే ఆయన ప్రాణానికి ప్రమాదం దయచేసి ఎవరికైనా తెలిసి ఉంటే వారి కుటుంబానికి సమాచారం త్వరగా అందించగలరు తొర్రూర్ పోలీస్ వారికి సమాచారం ఇవ్వడం జరిగింది ఒంపులో లేకపోతే ఒకసారి స్టేషన్లో వివరాలు తెలుసుకోగలరు.

# బుధరావుపేట మోడల్ కాలేజ్ లోఇంటర్ విద్యార్థులకు బెడ్ షీట్లు, ప్లేట్‌ల పంపిణీచేసిన సర్పంచ్ పెసరు రాణి గోవర్ధన్ రెడ్డి.

**రన్ న్యూస్ చెన్నారావుపేట ప్రతినిధి మన్యం వీరేందర్ రెడ్డి ఆగస్టు 7.** తెలంగాణలో ప్రజాపాలనను ముందుకు తీసుకెళు_న్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో,నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహకారంతో ప్రభుత్వ మోడల్ స్కూల్‌లో ఇంటర్ విద్యార్థులకు బెడ్ షీట్లు,ప్లేట్,గ్లాస్ వంటి అవసరమైన వస్తువులు బుధ రావుపేట మోడల్ కాలేజ్ లో పంపిన చేసిన సర్పంచ్ పెసరు రాణి గోవర్ధన్ రెడ్డి మరియు ప్రిన్సిపల్ పేరక సునీత అమ్మ ఆదర్శ కమిటీ సభ్యుడు మోడెం ఎల్లాగౌడ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులకు మెరుగైన వసతి, సౌకర్యాలు కల్పిస్తూ వారి విద్యాభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోంది. అని తెలంగాణ ప్రభుత్వం ప్రభుత్వ మోడల్ స్కూల్లు,హాస్టళ్లలో చదువుతున్న ఇంటర్ విద్యార్థులకు మెరుగైన వసతి కల్పించేందుకు అవసరమైన మౌలిక వస్తువులను అందిస్తోంది. ఇందులో బెడ్ షీట్లు, ప్లేట్, గ్లాస్ వంటి నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు. ఈ సౌకర్యాల వల్ల విద్యార్థులు పరిశుభ్రమైన, సురక్షితమైన వాతావరణంలో చదువుపై పూర్తి దృష్టి పెట్టే అవకాశం కలుగుతుంది.విద్యార్థుల సంక్షేమం, ఆరోగ్యం, విద్యాభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం ఇటువంటి సదుపాయాలను కల్పిస్తోంది.ప్రభుత్వ హాస్టళ్లలో అవసరమైన వస్తువులు, వసతి, భోజనం వంటి మౌలిక సదుపాయాలను అందించడం ద్వారా విద్యార్థుల విద్యాభ్యాసానికి తోడ్పాటు అందిస్తోంది



అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, హాస్టల్ వార్డెన్ , ఏఎన్ఎం తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పరపల్లి, తోపనగడ్డ తండాలలో ఘనంగా దివంగత ఉద్యమ నేత,నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి జయంతి వేడుకలు.



**రన్ న్యూస్ చెన్నారావుపేట ప్రతినిధి మన్యం వీరేందర్ రెడ్డి ఆగస్టు 7.** గురువారం రాత్రి ఉప్పరపల్లిలో కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించి భావోద్వేగంతో నివాళులర్పించిన మండల ఎన్నికల కన్వీనర్ జక్క అశోక్ యాదవ్ మాజీ సొసైటీ చైర్మన్ చింతకింది వంశీ బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు మహా అన్నదానం నిర్వహణ ఉప్పరపల్లి, తోపనగడ్డ తండాలలో దివంగత ఉద్యమ నేత నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి జయంతి వేడుకలను బీఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు ఘనంగా నిర్వహించారు.ఉప్పరపల్లి గ్రామంలో వందలాది మంది నాయకులు, కార్యకర్తలు చేతుల్లో కొవ్వొత్తులు పట్టుకుని ర్యాలీ నిర్వహిస్తూ మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన ప్రజాసేవ, రైతుల సంక్షేమం కోసం చేసిన కృషిని స్మరించుకుంటూ పార్టీ నాయకులు నివాళులు అర్పించారు.అనంతరం ఉప్పరపల్లి, తోపనగడ్డ తండాలలో మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించి మండల నాయకులు గ్రామ ప్రజలకు,అభిమానులకు భోజనాలను వడ్డించారు.పెద్దన్న ఆశయాలు, ప్రజల పట్ల ఆయనకున్న అంకితభావం ప్రతి ఒక్కరికీ ఆదర్శమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు, గ్రామ పార్టీ అధ్యక్షులు.పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు,మాజీ ప్రజాప్రతినిధులు,కార్యకర్తలు, యువత,మహిళలు, గ్రామ పెద్దలు,అభిమానులు పెద్ద సంఖ్యలో తదితరులు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## నర్సంపేటలో గంటకోసారి కరెంట్ కట్ చేస్తున్నారు.

కారణమేంటని అడిగితే కుంటి సాకులు చెప్తు నవ్వుల పాలవుతున్న అధికారులు.



**రన్ న్యూస్ చెన్నారావుపేట ప్రతినిధి మన్యం వీరేందర్ రెడ్డి ఆగస్టు7.** నర్సంపేటలో గంటకోసారి కరెంట్ కట్ చేస్తున్నారు కారణమేంటని అడిగితే అధికారులు కుంటి సాకులు చెబుతూ కాలం వెళ్ళబుస్తున్నారని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.వర్షం వచ్చినా, రాకపోయినా అదే సాకుతో కరెంట్ కోతలు విపరీతశీగా ఉన్నాయి.అధికారులు ఇష్టం వచ్చినట్లు టైమ్ తో సంబంధం లేకుండా కరెంట్ కట్ చేయడం దారుణం.ఇది ఇలాగే కంటిన్యూ అయితే అధికారుల నిర్లక్ష్యం ಒ పాలకుల అసమర్ధగా భావించాల్సి వస్తుంది అని ప్రజలు సోషల్ మీడియాలో పోస్టులు పెట్టడం నర్సంపేటలో సంచలనం సృష్టిస్తుంది.

## తెలంగాణ కేబినెట్‌లోకి ఇద్దరు కొత్త మంత్రులు.. త్వరలోనే విస్తరణ!






**రన్ న్యూస్ చెన్నారావుపేట ప్రతినిధి మన్యం వీరేందర్ రెడ్డి ఆగస్టు7.** కేబినెట్ ప్రక్షాళనకు బ్రేక్.. విస్తరణకే అధిష్ఠానం మొగ్గు రెండు ఖాళీ మంత్రి పదవుల భర్తీకి గ్రీన్ సిగ్నల్ వారం.. పది రోజుల్లోనే రెండు బెర్తుల భర్తీకి ఛాన్స్ ఒక మంత్రి పదవి లంబాడా సామాజికవర్గానికి ఇవ్వాలని నిర్ణయం.సీఎంకు స్పష్టమైన సూచనలు చేసిన కాంగ్రెస్ అధిష్ఠానం.ఎస్టీ కోటాలో మంత్రి పదవికి రామచంద్ర నాయక్, బాలు నాయక్ పేర్లు రెండో బెర్త్ కోసం మల్‌రెడ్డి రంగారెడ్డి, రామ్మోహన్‌రెడ్డి, సుదర్శన్‌రెడ్డి ప్రయత్నాలు మంత్రి పదవిపై కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ఆశలు ఎన్నికలకు ముందే మంత్రి పదవి హామీ ఇచ్చారంటున్న రాజగోపాల్‌రెడ్డి. రన్ న్యూస్ చెన్నారావుపేట ప్రతినిధి మన్యం వీరేందర్ రెడ్డి ఆగస్టు7. నర్సంపేటలో గంటకోసారి కరెంట్ కట్ చేస్తున్నారు కారణమేంటని అడిగితే అధికారులు కుంటి సాకులు చెబుతూ కాలం వెళ్ళబుస్తున్నారని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.వర్షం వచ్చినా, రాకపోయినా అదే సాకుతో కరెంట్ కోతలు విపరీతశీగా ఉన్నాయి.అధికారులు ఇష్టం వచ్చినట్లు టైమ్ తో సంబంధం లేకుండా కరెంట్ కట్ చేయడం దారుణం.ఇది ఇలాగే కంటిన్యూ అయితే అధికారుల నిర్లక్ష్యం ಒ పాలకుల అసమర్ధగా భావించాల్సి వస్తుంది అని ప్రజలు సోషల్ మీడియాలో పోస్టులు పెట్టడం నర్సంపేటలో సంచలనం సృష్టిస్తుంది.

## 28 కిలోల గంజాయి పట్టుకున్న నర్సంపేట పోలీసులు.



**రన్ న్యూస్ చెన్నారావుపేట ప్రతినిధి మన్యం వీరేందర్ రెడ్డి ఆగస్టు 7.** తేదీ 05/06/2026 రోజు మధ్యాహ్న సమయంలో ఒక బొలెరో వాహనంలో ఒడిశా రాష్ట్రం నుంచి భద్రాచలం-మహబూబాబాద్ -నర్సంపేట్ మీదుగా గంజాయి హైదరాబాద్ కు తరలిస్తున్నారని నమ్మదగిన సమాచారం రాగా వెంటనే ఎస్సై అరుణ్ మరియు సిబ్బందితో మహబూబాద్ బైపాస్ రోడ్ లో మాటు వేసి అట్టి బొలెరో వాహనం ను పట్టుకోవడం జరిగింది.అందులో వస్తున్న ముగ్గురు వ్యక్తులలో ఒక వ్యక్తి పారిపోగా ఇద్దరు వ్యక్తులను పట్టుకోవడం జరిగింది.బొలెరో వాహనం కింది భాగంలో ప్రత్యేక బాక్సులను అమర్చి గంజాయిని అందులో పెట్టి రవాణా చేస్తున్నారని చెప్పగా వాటిని తహసిల్దారు సమక్షంలో తీసి స్వాధీనపరచుకోవడం జరిగింది. పట్టుబడిన ఇద్దరు వ్యక్తుల పేర్లు అమృత బైద్యాయ్ మరియు పుజూర్ రాయ్ మల్కనగిరి జిల్లా , ఒరిస్సా రాష్ట్రం. వీరి వద్ద నుండి 14 లక్షల విలువచేసే 28 కేజీల ఎండు గంజాయి మరియు రెండు సెల్ ఫోన్లు బొలెరో వాహనం ను స్వాధీనపరచుకోవడం జరిగింది. గంజాయి రవాణాను అడ్డుకున్న నర్సంపేట పోలీసులను ఏసిపి నర్సంపేట రవీందర్ రెడ్డి అభినందించడం జరిగింది.అరెస్ట్ చేసిన నిందితులను ఈరోజు కోర్టు లో హాజరుపర్చి రిమాండ్ కు తరలించడం జరిగింది.

## మహిళలపై దారుణంగా దాడి చేసి కొట్టిన కాంగ్రెస్ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అనుచరుడు.



**రన్ న్యూస్ చెన్నారావుపేట ప్రతినిధి మన్యం వీరేందర్ రెడ్డి ఆగస్టు 7.** పేదల స్థలాన్ని కబ్జా చేయడమే కాకుండా వారిపై దాడికి దిగిన వరంగల్ వెస్ట్ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ముఖ్య అనుచరుడు, 30వ డివిజన్ కార్పొరేటర్ క్యాండిడేట్ బొంత సారంగపాణి.నాయిని రాజేందర్ రెడ్డికి పలుమార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోకుండా సారంగపాణికే వత్తాసు పలికాడని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ముందు పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన బాధితులు. గతంలో హనుమకొండ నగర పరిధిలోని యాదవ నగర్, రెడ్డిపురం వద్ద ప్లాట్లను కబ్జా చేసిన నాయిని అనుచరులు. వరంగల్ నగరంలో పేదల ఇండ్లను కూల్చేసి నాయిని రాజేందర్ రెడ్డి ఆ స్థలాలను కబ్జా చేస్తున్నాడని బాధితుల ఆవేదన.

## వరంగల్ కమిషనరేట్ పిఆర్ఓ పై బదిలీ వేటు.



**రన్ న్యూస్ చెన్నారావుపేట ప్రతినిధి మన్యం వీరేందర్ రెడ్డి ఆగస్టు7.** వరంగల్ పోలీస్ కమిషనరేట్ పీఆర్వో మోహన కృష్ణపై బదిలీ వేటు పడింది. ఆయన 15 సంవత్సరాలకు పైగా దీర్ఘకాలికంగా ఒకే చోట విధులు నిర్వహిస్తున్నారని ఇటీవల అభియోగాలు రావడంతో సీపీ ఎన్. శ్వేత విచారణ జరిపించి మోహనకృష్ణను స్టేషన్ ఘనపూర్ పోలీస్ స్టేషన్కు ట్రాన్స్ఫర్ చేశారు. అలాగే ఇద్దరు ఏఎస్ఐలు, ఏడుగురు హెడ్ కానిస్టేబుళ్లు, ఐదుగురు కానిస్టేబుళ్ల డిప్యూటేషన్ రద్దుతో బదిలీ చేస్తూ సీపీ ఉత్తర్వులు జారీ చేశారు.

## నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన ఎమ్మెల్సీ తక్కల్లపల్లి రవీందర్రావు.

చెన్నారావుపేట మాజీ ఎంపీపీ జక్కా అశోక్ మాజీ జెడ్పీటిసి పత్తి నాయక్.



**రన్ న్యూస్ చెన్నారావుపేట ప్రతినిధి మన్యం వీరేందర్ రెడ్డి ఆగస్టు 7.** దిగవంత ఓరుగల్లు ఉద్యమ నేత నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించిన ఎమ్మెల్సీ తక్కలపల్లి రవీందర్ రావు, చెన్నారావుపేట మాజీ ఎంపీపీ జక్కా అశోక్ మాజీ జడ్పీటిసి పత్తి నాయక్.ఈ సందర్భంగా మాట్లాడుతూ వారు పెద్ది సుదర్శన్ రెడ్డి ప్రజా సేవకు అంకితభావంతో పనిచేసిన నాయకుడు.తెలంగాణ ఉద్యమంలో ఆయన పోషించిన పాత్ర చిరస్మరణీయం.బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి ఆయన అందించిన సేవలు మరువలేనివని అన్నారు.ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడిన ప్రజానాయకుడిగా ఆయనను స్మరించుకున్నారు.పెద్ది సుదర్శన్ రెడ్డి మరణం బీఆర్ఎస్ పార్టీకి, తెలంగాణ ఉద్యమానికి, ఉమ్మడి వరంగల్ జిల్లాకు తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు.పెద్ది సుదర్శన్ రెడ్డి చనిపోయారు అనేది జీర్ణించుకోలేనిధి వారి ఆశయాలను,సాధించాలి కార్యకర్తలుఎవ్వరు అధైర్య పడవద్దు చెన్నారావుపేట మండలంలోని పార్టీ నాయకులు,కార్యకర్తలు ,ప్రతి గ్రామ నాయకులు.పార్టీ శ్రేణులు ,అబిమానులు అందరూ కలిసి ముందుకు సాగాలి.పెద్ది సుదర్శన్ రెడ్డి తన జీవితం మొత్తం ఉద్యమమే ఊపిరిగా ప్రజలే కుటుంబం, అని ముందుకు సాగాడు.కార్యకర్తలు పార్టీ కి అన్ని విధాలుగా అండగా ఉండి ముందుకు సాగాలి.11వ రోజు మన ఉద్యమ నేత పెద్ది సుదర్శన్ రెడ్డి దశదిన కార్యక్రమానికి మండల నాయకులు,గ్రామ నాయకులు. పార్టీ శ్రేణులు హాజరై విజయవంతం చేయాల్సిందిగా కోరారు.ఈ సమావేశంలో మాజీ సొసైటీ చైర్మన్లు చింతకింది వంశీ,మురహరి రవి మండల వర్కింగ్ ప్రెసిడెంట్లు అనుముల కుమారస్వామి,అమ్మ రాజేష్, మండల కార్యవర్గ సభ్యులు,మండల నాయకులు,ప్రజాప్రతినిధులు సర్పంచులు,ప్రజా ప్రతినిధులు మాజీ సర్పంచులు,మాజీ ఎంపిటిసిలు, వార్డు మెంబర్లు ,గ్రామ పార్టీ అధ్యక్షులు,గ్రామ నాయకులు పార్టీ నాయకులు,యూత్ నాయకులు,ముఖ్య నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఎమ్మెల్సీ కోదండరామిరెడ్డి.



**రన్ న్యూస్ చెన్నారావుపేట ప్రతినిధి మన్యం వీరేందర్ రెడ్డి ఆగస్టు 7.** ఇటీవలే మరణించిన నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి చిత్రపటానికి నివాళులర్పించి పెద్ది సుదర్శన్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించిన స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఎమ్మెల్సీ కోదండ రామ్ రెడ్డి.

## బాధితులు కోర్టుకు వస్తారని నోటీసులు ఇవ్వకుండా కూల్చేస్తారా?..

హైడ్రా కూల్చివేతలపై తెలంగాణ హైకోర్టు నిలదీత...



**రన్ న్యూస్ చెన్నారావుపేట ప్రతినిధి మన్యం వీరేందర్ రెడ్డి ఆగస్టు 7.** రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం కొండాపూర్‌లోని సర్వే నంబర్ 60లో ఉన్న 350 గజాల స్థలం చుట్టూ ఉన్న ప్రహరీ గోడను, వాచ్‌మన్ గదిని హైడ్రా కూల్చివేయడాన్ని సవాల్ చేస్తూ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసిన పెమ్మసాని సుధారాణికూల్చివేతల సమయంలో ఎలాంటి నోటీసులు ఇవ్వలేదని, హైడ్రా దాఖలు చేసిన కౌంటర్‌లో కూడా నోటీసు ఇచ్చినట్టు ఎక్కడా లేదని కోర్టుకు తెలిపిన పిటిషనర్ తరపు న్యాయవాది.నోటీసులు ఇవ్వకుండా కూల్చివేతలు చేపట్టడం ఏంటి? నోటీసులు ఇస్తే కోర్టుకు వస్తారని, నోటీసులు ఇవ్వకుండా రాత్రికిరాత్రే కూల్చేస్తున్నారా? ప్రజలకు కోర్టుకు వచ్చే అవకాశం కూడా లేదా? అంటూ రెవెన్యూ అధికారులపై, హైడ్రాపై అసహనం వ్యక్తం చేసిన హైకోర్టు.అసలు ఆ భూమి ప్రభుత్వ స్థలంలో ఉందని ఎవరు నిర్ధారించారని న్యాయమూర్తి ప్రశ్నించగా, గతంలో తన స్థానంలో ఉన్న ఎమ్మార్వో నిర్ధారించాడని తెలిపిన ప్రస్తుత ఎమ్మార్వో దీంతో ప్రభుత్వ భూమిగా నిర్ధారించిన ఎమ్మార్వో పూర్తి రికార్డులతో కోర్టులో హాజరు కావాలని ఆదేశిస్తూ, తదుపరి విచారణను 11వ తేదీకి వాయిదా వేసిన హైకోర్టు.

## పుట్టిన పిల్లలకు తల్లిపాలే శ్రేయస్కరం.

సర్పంచ్ బోడ రవి నాయక్




**రన్ న్యూస్ చెన్నారావుపేట ప్రతినిధి మన్యం వీరేందర్ రెడ్డి ఆగస్టు7.** చెన్నారావుపేట మండలం ధర్మ తండా గ్రామపంచాయతీలో శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో తల్లి పాల వారోత్సవాలు శుక్రవారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సర్పంచ్ బోడ రవి నాయక్ మాట్లాడుతూ, తల్లిపాలు శిశువుకు ఎంతో శ్రేష్ఠకరమని, జ్ఞాపకశక్తిని పెంచుతాయని, ముర్రు పాలు ఇవ్వడం వల్ల తల్లి రొమ్ము క్యాన్సర్ బారిన పడకుండా ఉంటారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు సుజాత, సుగుణ,కవిత ఉప సర్పంచ్ భిక్షపతి, వార్డు మెంబర్ నరసింహ, స్వరూప, పంచాయతీ కార్యదర్శి చిత్తరంజన్ తదితరులు పాల్గొన్నారు.

## 16న మేడారంకు సీఎం రేవంత్ రెడ్డి.



**రన్ న్యూస్ చెన్నారావుపేట ప్రతినిధి మన్యం వీరేందర్ రెడ్డి ఆగస్టు7.** మేడారం అభివృద్ధి పనులను పరిశీలించనున్న సీఎం.పంచాయతీ రాజ్ హ్యామ్ రోడ్ల పైలాన్ ను ఆవిష్కరించనున్న సీఎం.సాయంత్రం మేడారంలో బహిరంగ సభకు హాజరుకానున్న సీఎం రేవంత్ రెడ్డి.

# లారీ ప్రమాదంలో వ్యక్తి మృతి కనిపిస్తున్న నిర్లక్ష్యం.

**బూర్గంపాడు ఆగస్టు 7 రన్ న్యూస్ ప్రతినిధి.** బూర్గంపాడు మండలం సారపాక, ఐటీసీ గెట్ సమీపంలో లారీ వేగంగా బుల్లెట్ వాహనాన్ని ఢీకొనడంతో ఐటీసీ కర్మాగారంలో అంబిక ఫ్యాబ్రిక్ మురళి కాంట్రాక్టర్ వద్ద పనిచేస్తున్న మధువన్ అనే వ్యక్తి మృతి. గేటు ప్రాంతంలో బైక్ ను బలంగా లారీ ఢీకొనడంతో తీవ్ర గాయాలు కావడం అంబులెన్స్ లో తరలిస్తున్న నేపథ్యంలో మధువన్ అనే వ్యక్తి మృతి. బాడీని పోస్టుమార్టంకు తరలించి స్థానిక పోలీసులుకేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ప్రమాదాలకు అడ్డాగా సారపాక నేషనల్ హైవే.... మేజర్ గ్రామపంచాయతీ సారపాక హెచ్.పీ గ్యాస్ మసీదు రోడ్డు మొదలుకొని బిపిఎల్ స్కూల్ శ్రీరాంపురం గ్రామం వరకు ప్రమాదాలకు అడ్డాగా ఇటీవల మారిందని చెప్పవచ్చు. ఐ టి సి కర్మాగారంలో విధులకు వెళ్లే కార్మికులు స్థానికులు ఈ ప్రమాదాలలో ఎక్కువగా గాయపడటం మృతి చెందడం జరుగుతుంది. ఉదయం విధులకు వెళ్లే సమయం సాయంత్రం విధులు నుంచి వచ్చే సమయంలో ప్రతి ఎక్కువగా ఉండటంతో ఈ నేషనల్ హైవే ప్రాంతంలో ప్రమాదాలు విపరీతంగా జరుగుతున్నాయి దీనిపై అధికారులు ఎటువంటి చర్యలు ఇప్పటివరకు తీసుకున్నట్లు కనిపించడం లేదు అధికారుల నిర్లక్ష్యం ఐటిసి సెక్యూరిటీ గార్డులు పూర్తిస్థాయిలో ఈ ప్రమాదాలు నివారణలో తమ వంతు సహకారం అందించకపోవడం డ్యూటీలు కేవలం డ్యూటీగానే చేయడంతో ఈ ప్రమాదాలు జరుగుతున్నాయని విమర్శలు వినిపిస్తున్నాయి. నిర్లక్ష్యం వీడ రా.... ప్రమాదాలలో పాదచర్లు వాహనదారులు మృత్యువాత పడుతుంటే అధికారులు ముద్దు నిద్రపోతూ ఉండటం సమంజస్మేనా అనే ప్రశ్నలు వినిపిస్తూ ఉన్నాయి . వారితోపాటు ఐటీసీ సెక్యూరిటీ గార్లు కూడా పూర్తిస్థాయిలో ప్రమాదాలు నివారణకు పని చేయాల్సిన పరిస్థితి ఉన్న వారు నామ మాత్రం పనులు చేయడంతో విధులు నిర్వహించడంతో ఈ ప్రమాదాలు మరింత పెరుగుతున్నాయని ఆరోపణలు అయితే వినిపిస్తున్నాయి. ఏదేమైనా పూర్తిస్థాయిలో ప్రమాదాలు నివారణకు అధికారులు ఐటిసి యాజమాన్యం తక్షణమే చర్యలు తీసుకోవాలని ఇటువంటి ప్రమాదాలు పునరావతం కాకుండా సంయుక్తంగా



పనిచేయాలని ఈ ప్రాంతవాసులు కోరుతున్నారు.

## మంగళగిరి చేనేతకు పూర్వవైభవం తీసుకొస్తాం

: మంత్రి నారా లోకేష్



**మంగళగిరి, ఆగస్టు 7 (రన్ న్యూస్):** జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి నారా లోకేష్ మంగళగిరి చేనేత కార్మికులకు శుభాకాంక్షలు తెలిపారు. మంగళగిరి చేనేతకు దేశవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు ఉందని, ఆ వైభవాన్ని మరింత పెంపొందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. 'నేతన్న సేవలో' కార్యక్రమం ద్వారా అర్హులైన చేనేత కార్మికులకు ఏడాదికి రూ.25 వేల చొప్పున ఆర్థిక సాయం అందిస్తున్నామని తెలిపారు. మంగళగిరి చేనేతకు పూర్వవైభవం తీసుకురావాలనే లక్ష్యంతో వీవర్స్ శాలను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. చేనేత ఉత్పత్తులను ప్రజలంతా ఆదరించాలని, వాటి వినియోగాన్ని ప్రోత్సహించడం ద్వారా నేతన్నలకు అండగా నిలవాలని మంత్రి నారా లోకేష్ పిలుపునిచ్చారు. చేనేత కళను భావితరాలకు అందించేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని కోరారు

## లక్ష్మీపురంలో ట్రాఫిక్‌కు చెక్.. 'నో పార్కింగ్' బోర్డుల ఏర్పాటు

- రోడ్డు రద్దీ నివారణకు బూర్గంపాడు పోలీసుల వినూత్న చర్య
- ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు ముందడుగు.. లక్ష్మీపురంలో 10 నో పార్కింగ్ బోర్డులు
- ఇక రోడ్డుపై ఇష్టానుసార పార్కింగ్‌కు నో.. పోలీసుల హెచ్చరిక.

**బూర్గంపహాడ్, ఆగస్టు 7 రన్ న్యూస్ ప్రతినిధి.** రోడ్డుపై లారీ,ట్రాక్టర్ల రద్దీని తగ్గించి, వాహనాల రాకపోకలు సాఫీగా సాగేందుకు బూర్గంపహాడ్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో లక్ష్మీపురం గ్రామంలో ప్రత్యేక చర్యలు చేపట్టారు. గ్రామంలోని ప్రధాన రహదారికి ఇరువైపులా మొత్తం 10 "నో పార్కింగ్" బోర్డులను ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమం స్థానిక ఎస్ఐ మేడ ప్రసాద్, నాగభిక్షం ఆధ్వర్యంలో నిర్వహించారు. రహదారిపై వాహనాలను ఇష్టానుసారంగా పార్కింగ్ చేయడం వల్ల తరచూ ట్రాఫిక్ అంతరాయం ఏర్పడుతున్న నేపథ్యంలో ప్రజలకు అవగాహన కల్పిస్తూ ఈ బోర్డులను ఏర్పాటు చేసినట్లు పోలీసులు తెలిపారు.ప్రజలు ట్రాఫిక్ నిబంధనలను పాటించి, రహదారులపై వాహనాలను పార్కింగ్ చేయకుండా సహకరించాలని, తద్వారా ప్రమాదాలను నివారించి ట్రాఫిక్‌ను సజావుగా కొనసాగించవచ్చని పోలీసులు సూచించారు.




## ఘనంగా జాతీయ చేనేత దినోత్సవ వేడుకలు

చేనేత కార్మికుల

సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది ఎమ్మెల్సీ సారయ్య కలెక్టర్ సత్య శారద,



**రన్ న్యూస్ / వరంగల్ జిల్లా ప్రతినిధి** చేనేత వృత్తి మన భారతీయ సంస్కృతికి, విశిష్ట సాంప్రదాయానికి ప్రతీక అని, చేనేత కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని మాజీ మంత్రి ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పేర్కొన్నారు. ?శుక్రవారం వరంగల్ కొత్తవాడ లో గల పద్మశాలి ఫంక్షన్ నందు నిర్వహించిన జాతీయ చేనేత దినోత్సవ ఉత్సవానికి మాజీ మంత్రి ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ముఖ్య అతిథులుగా విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి అనంతరం జెండా ఊపి చేనేత కార్మికుల ర్యాలీని ప్రారంభించారు.ఈ నేపథ్యంలో చేనేత కార్మికులకు చెక్కులు పంపిణీ, ఎమ్మెల్సీ సారయ్య,కలెక్టర్ శారద,చేతుల మీదుగా సీనియర్ చేనేత కార్మికులను జ్ఞాపికలతో అందించి దుస్సాలువతో ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..నేతన్న చేనేత వస్త్రం కాదని ఒక జీవితమని చేనేత వృత్తిని కాపాడుకునే బాధ్యత ప్రతి ఒక్కరిలో ఉందని ఎమ్మెల్సీ కలెక్టర్ అన్నారు.ఈ కార్యక్రమంలో ఏడి శ్రీకాంత్ రెడ్డి,డిఓ సుధీర్, తాజా మాజీ కార్పొరేటర్ గుండేటి నరేంద్ర కుమార్, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గోరంట్ల రాజు,పలు చేనేత సంఘ అధ్యక్షులు ఎలగం చిన భద్రయ్య, మాచ బత్తుల కుమారస్వామి ఆకునూరు జయరాములు పంతగాని శ్రీనివాస్ ఎస్ వి రామ నరసయ్య, ఇతర చేనేత సంఘాల అధ్యక్షుడు తదితరులు పాల్గొన్నారు

## అవొపా మార్కాపురం శాఖ సేవాకార్యక్రమాలకు ప్రశంసలు



**మార్కాపురం, ఆగస్టు 7 (రన్ న్యూస్):** ఆర్య వైశ్య అఫీషియల్స్ ఀ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (అవొపా) మార్కాపురం శాఖ ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రయాణికులు, భక్తుల సౌకర్యార్థం వివిధ ప్రాంతాల్లో 14 సిమెంట్ బల్లలను ఏర్పాటు చేశారు. ఆర్టీసీ బస్టాండ్, కంభం బస్టాండ్, ఎంఎస్ఆర్ పార్క్, ఆంజనేయస్వామి ఆలయం, ముద్దసానమ్మ ఆలయం, శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయం తదితర ప్రాంతాల్లో ఈ బల్లలను ఏర్పాటు చేసినట్లు అవొపా అధ్యక్షుడు చీదెళ్ల లక్ష్మణరావు తెలిపారు. సమాజ సేవలో భాగంగా అన్నదాన కార్యక్రమాలు, దుప్పట్ల పంపిణీ, వ్యాసరచన పోటీలు, ఎస్ఎస్సీ టాపర్ల అభినందన సభలు వంటి పలు సేవా కార్యక్రమాలను సంస్థ నిరంతరం నిర్వహిస్తోందని ఆయన పేర్కొన్నారు. ఆర్టీసీ బస్టాండ్‌లో ఏర్పాటు చేసిన సిమెంట్ బల్లలను ముఖ్య అతిథిగా హాజరైన బస్ డిపో మేనేజర్ శ్రీమతి అత్తోటి లావణ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రయాణికుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని సిమెంట్ బల్లలను ఏర్పాటు చేయడం అభినందనీయమని, అవొపా చేపడుతున్న సేవా కార్యక్రమాలు ఇతరులకు ఆదర్శంగా నిలుస్తాయని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బస్ స్టేషన్ మేనేజర్ కొండవీటి కృష్ణమూర్తి, అవొపా కార్యదర్శి తల్లం వెంకట రామకృష్ణారావు, గౌరవాధ్యక్షుడు సూరె వెంకటేశ్వర్లు, ఖజాంచి గర్రె అనంత సాయి, ఆర్గనైజింగ్ సెక్రటరీ చల్లా రామారావు, కార్యవర్గ సభ్యుడు చినమనగొండ వెంకట సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## పేదలు వేసుకున్న గుడిసెలకు ఇండ్ల పట్టాలు ఇవ్వాలి

కాంగ్రెస్ ప్రభుత్వ హామీలు అమలు చేయాలి

జి నాగయ్య. సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు




**రన్ న్యూస్ / వరంగల్ జిల్లా ప్రతినిధి** శుక్రవారం రోజున ఉర్సు గుట్ట వద్ద ఉన్న సిపిఎం పార్టీ జిల్లా కార్యాలయం రామ సురేందర్ భవన్లో వరంగల్ టౌన్ పార్టీ శాఖ కార్యదర్శుల సమావేశం పార్టీ జిల్లా నాయకులు సింగారపు బాబు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జి నాగయ్య హాజరై మాట్లాడుతూ వరంగల్ నగరంలో గత 30 సంవత్సరాలుగా ప్రభుత్వ స్థలాలలో గుడిసెలు వేసుకుని జీవిస్తున్న వేలాదిమంది పేద ప్రజలు ఉన్నారని ఇంతవరకు కూడా ప్రభుత్వం వారికి ఇండ్ల పట్టాలు ఇవ్వలేదని ఇది చాలా దారుణమైన విషయమని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు పేదలకు ఇండ్ల పట్టాలు ఇస్తామని వాగ్దానం చేసిందని ఆ వాగ్దానాన్ని విస్మరించిందని అన్నారు సుందరయ్య నగర్, కారల్ మార్క్స్ నగర్, ఎన్ పి ఆర్ నగర్, ఓ ఎస్ నగర్ రఘునాథ్ నగర్ డీకే నగర్ మల్లు స్వరాజ్యం నగర్ జక్కలోద్ది, లెనిన్ నగర్ మైసయ్య నగర్ బీరన్న కుంట తదితర ప్రాంతాలలో గుడిసెలు వేసుకున్న పేదలు ఇండ్ల పట్టాల కోసం ఎదురుచూస్తున్నారని అన్నారు. వరంగల్ నగరంలోని కార్పొరేషన్ డివిజన్లలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రజలు ఎదుర్కొంటున్న న్న సమస్యల మీద సర్వేలు నిర్వహిస్తున్నామని మంచినీరు, రోడ్లు డ్రైనేజీ వీధిలైట్లు పెన్షన్లు రేషన్ కార్డులు స్మశాన వాటికల సమస్య తదితర సమస్యలు దృష్టికి వస్తున్నాయని వీటన్నింటినీ ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని లేనియెడల ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి సిహెచ్ రంగయ్య, జిల్లా కమిటీ సభ్యులు ఈసంపల్లి బాబు నళిగంటి రత్నమాల ఆరూరి కుమార్ వల దాసు దుర్గయ్య యారా ప్రశాంత్ బషీర్,ఉసిల్ల కుమార్ మరియు శాఖా కార్యదర్శులు శ్రీనివాస్ రమ్య, కవిత కళ్యాణి రవి భవాని భాగ్య తదితరులు పాల్గొన్నారు


## ఏనుమాముల ఈవీఎం భద్రపరిచే గదిని పరిశీలించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



**వరంగల్, ఆగస్టు 7 రన్ న్యూస్** వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద శుక్రవారం ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డులోని ఈవీఎం భద్రపరిచే గదిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఈవీఎంల భద్రత, స్ట్రాంగ్ రూమ్‌లో చేపడుతున్న భద్రతా ఏర్పాట్లు, సీసీ కెమెరాల పనితీరు తదితర అంశాలను పరిశీలించారు. ఈవీఎంల భద్రత విషయంలో ఎన్నికల సంఘం నిబంధనలను కచ్చితంగా పాటించాలని అధికారులను ఆదేశించారు. స్ట్రాంగ్ రూమ్ పరిసరాల్లో నిరంతర పర్యవేక్షణ ఉండేలా చర్యలు చేపట్టాలని సూచించారు. స్ట్రాంగ్ రూమ్ పర్యవేక్షణలో అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ పరిశీలనలో అదనపు కలెక్టర్ రెవెన్యూ జి సంధ్యారాణి, వరంగల్ తహసిల్దార్ శ్రీకాంత్,ఎలక్షన్ సూపరిండెంట్ రజిని,తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కాశి విశ్వేశ్వర ఆలయ ప్రాంగణంలో,భారీ శివుడి విగ్రహ, ప్రతి స్థాపన.





**రన్ న్యూస్ :ఆగస్ట్. 7.వరంగల్. తూర్పు. ప్రతినిధి. నల్ల. మహేష్.** నేడు వరంగల్ నగరంలోని,కాశిబుగ్గ ప్రాంతం లో ఉన్నటువంటి, శ్రీ కాశీ విశ్వేశ్వర ఆలయము పక్క స్థలములో తెలంగాణ రాష్ట్ర దేవాదాయ, అటవీ,పర్యావరణ శాఖామాత్యులు, కొండా సురేఖ అలాగే మాజీ ఎం.ఎల్.సి. కొండా మురళీధర్ రావు నాయకత్వములో భారీ శివుని విగ్రహాన్ని నిర్మించుటకు కొండా దంపతులు సంకల్పించినారు. కొండా దంపతుల ఆదేశాల మేరకు రాష్ట్ర నాయకుడు గోపాల నవీన్ రాజ్ వారి సూచనలతో నేడు దేవాదాయశాఖ అసిస్టెంట్ కమీషనర్ రామల సునిత వారికి, కాశిబుగ్గ శివాలయము మాజి ఆలయ ధర్మకర్త లక్కిరెడ్డి పూర్ణేందర్ రెడ్డి, మంత్రి ఎండార్మెంట్ చేసిన వినతి పత్రమును అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమములో, శ్రీ సీతారామ ఆలయ కమిటీ చైర్మన్,దాసరి రాజేష్,ధర్మకర్త, కుడికాల కోటేశ్వర్, శ్రీ,కాశిబుగ్గ గుడి, ధర్మకర్తలు ,నీలం శ్రీనివాస్, మేడకుర్తి లోకేష్, పల్లకొండ రాజమణి తదితరులు పాల్గొనడం జరిగింది.

## మనమడి పెళ్లి కి హాజరు కావాలని

కొండా సురేఖ కి ఆహ్వానం.

రెడ్డి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గోపు జయపాల్ రెడ్డి.



**రన్ న్యూస్ చెన్నారావుపేట ప్రతినిధి మన్యం వీరేందర్ రెడ్డి ఆగస్టు 7.** తమ కుమార్తె-అల్లుడు కంది సువర్ణ రవిందర్ రెడ్డి ల కుమారుడు అయిన మా మనుమడు కంది సందీప్ రెడ్డి –అభిజ్ఞ రెడ్డి ల వివాహం హైదరాబాద్ లో ఈ నెల 16 న హైదరాబాద్ శంకర్ పల్లి రోడ్ జన్వాడ లోని ఆర్య కన్వెన్షన్లో జరగనున్న మనవడి వివాహానికి హాజరు అయి నూతన వధూవరులను ఆశీర్వదించాలని రెడ్డి సంఘం రాష్ట్ర అధ్య క్షులు గోపు జైపాల్ రెడ్డి దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ కి పెళ్ళి పత్రిక అందచేసారు.

## చలో ఏటూర్ నాగారం ఆగష్టు 9 ప్రపంచ ఆదివాసి దినోత్సవ విజయవంతం చేయాలి.

- ఆగష్టు 24న ఏటూరునాగారంలో శాంతి యుత ర్యాలీ జయప్రదం చేయాలీ..
- ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ పిలుపు..



**ఏటూరు నాగారం. ములుగు జిల్లా. ఆగస్టు. 07 ( రన్ న్యూస్ )** – ములుగు జిల్లా ఏటూరునాగారం మండలం ×ుణూూ కొమరం భీమ్ విగ్రహ ఆవరణలో ఆగష్టు 9న ప్రపంచ దినోత్సవం సందర్భంగా జరిగే ప్రపంచ ఆదివాసీ దినోత్సవ పండగను ప్రతి మండలం లో ప్రతి గూడెం లో జరుపుకోవాలని ఆదివాసీ జాతీయ ప్రధాన కార్యదర్శి – మేడారం సమ్మక్క పూజారి చందా. రఘుపతి. ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ రాష్ట్ర కార్యదర్శి. కొరగట్ల. లక్ష్మణ్ రావు.తుడుందెబ్బ ములుగు జిల్లా అధ్యక్షులు నల్లెబోయిన లక్ష్మణ్ దొర. ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి పాయం. కోటేశ్వర్ రావు. గౌర అధ్యక్షులు కుంజా నారాయణ.జిల్లా కార్యదర్శి గౌరబోయిన మోహన్ రావు.ములుగు డివిజన్ అధ్యక్షులు పోడెం శోభన్ డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ పోదెం నాగేశ్వర్ రావు తుడుందెబ్బ తాడ్వాయి అధ్యక్షులు మోకాళ్ళ వెంకటేష్ తదితరులు పాలొగొన్నారు

## పెద్ది సుదర్శన్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన బి ఆర్ ఎస్ నేతలు



**మంగపేట ఆగస్టు 7( రన్ న్యూస్ )** నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఇటీవల స్వర్గస్తులయిన సందర్భంగా దీ=ూ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ జడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, , భూపాలపల్లి మాజీ జిల్లా అధ్యక్షురాలు, మాజీ జడ్పీ చైర్మన్, గండ్ర జ్యోతి ఈ రోజు నల్లబెల్లిలోని వారి స్వగృహానికి వెళ్లి వారి సతీమణి పెద్ది స్వప్న ని, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారి చిత్రపటానికి పూలమాల వేసి పుష్పాలతో ఘనంగా నివాళులు అర్పించారు పెద్ది సుదర్శన్ రెడ్డి ప్రజాసేవ, రాజకీయ జీవితంలో చేసిన సేవలను స్మరించుకొని వారి పవిత్ర మైన ఆత్మకు శాంతి ఆదేవుడు చేకూరాలని ప్రార్థించారు అనంతరం పెద్ది స్వప్నని, కుటుంబ సభ్యులను వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు ఈ విషాద సమయంలో ధైర్యంగా ఉండాలని వారికి మనోధైర్యాన్ని కల్పిస్తూ తమ ప్రగాఢ, సంతాపాన్ని,సానుభూతిని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో పలువురు దీ=ూ పార్టీ సీనియర్ నాయకులు, ప్రజాప్రతినిధులు, వివిధ హోదాలో ఉన్న పార్టీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి కి ఘనంగా నివాళులర్పించారు.